# India-EU Trade and Technology Council

February 06, 2023

---

## భారత్-ఈయూ వాణిజ్య మరియు సాంకేతిక మండలి

ఫిబ్రవరి 06, 2023

1. భారత్-ఈయూ వాణిజ్య మరియు సాంకేతిక మండలి, అలాగే వాటి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ల కింద మూడు వర్కింగ్ గ్రూప్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు భారత్ మరియు ఈయూ నేడు ప్రకటించాయి. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ గౌరవనీయ Ms. ఉర్సులా వాన్ డెర్ లెయెన్ 2022 ఏప్రిల్‌లో భారత్‌లో పర్యటించిన సందర్భంగా ఆమెతో కలిసి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ టీటీసీని ఆవిష్కరించారు.

2. వాణిజ్యం, విశ్వసనీయ సాంకేతికత మరియు భద్రతపరమైన సవాళ్లను ఎదుర్కొనడానికి, అలాగే ఆయా రంగాల్లో భారత్ మరియు ఈయూ మధ్య సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవడానికి ఒక వ్యూహాత్మక సమన్వయ వ్యవస్థగా టీటీసీ ఇరువురు భాగస్వాములకు తోడ్పడుతుంది. ఈయూ ఈ తరహా టీటీసీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ఇది రెండోసారి. భారత్‌కి ఇదే ప్రథమం.

3. టీటీసీకి భారత్ తరఫు నుంచి విదేశీ వ్యవహారాలు; వాణిజ్యం మరియు పరిశ్రమలు; కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ &ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రులు కో-చెయిర్‌గా వ్యవహరిస్తారు.

4. టీటీసీ కింద, ఈ కింది మూడు వర్కింగ్ గ్రూప్‌లు ఏర్పాటు చేయబడ్డాయి:

i). వ్యూహాత్మక సాంకేతికతలు, డిజిటల్ గవర్నెన్స్ మరియు డిజిటల్ కనెక్టివిటీపై వర్కింగ్ గ్రూప్: ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ కార్యదర్శిసారథ్యం

ii). హరిత&స్వచ్ఛ ఇంధన సాంకేతికతలపై వర్కింగ్ గ్రూప్: భారత ప్రభుత్వ ప్రధాన సైంటిఫిక్ సలహాదారు సారథ్యం

iii). వాణిజ్యం, పెట్టుబడులు &స్థితిస్థాపక వేల్యూ చెయిన్స్‌పై వర్కింగ్ గ్రూప్: వాణిజ్య శాఖ కార్యదర్శి సారథ్యం

టీటీసీ ఏర్పాటుపై సంయుక్త ప్రకటన

టీటీసీకి సంబంధించిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 06, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.